


**కలగూరగంప**

బాగ్దాద్ నగరాన్ని పాలించే పాదుషా హసన్ చాలా ధర్మపరాయణుడు. త్యాగమూర్తి. ఈశ్వర విశ్వాసి. ప్రజాసేవ. రాజకీయ కార్యాలు చేయడానికి ప్రతి నిత్యం సాయంత్రం మూడు దీనారాలు వేతనంగా స్వీకరించేవాడు. రాజ్యంలో ఇతరేతర కర్మచారుల వేతనాలు ఇంతకన్నా ఎన్నో రెట్లు అధికంగా వుండేవి. పాదుషా మాత్రం తను చేసే పనికి మూడు దీనారాలు పర్యాప్త వేతనంగా భావించేవాడు.

"తమరు మూడు దినాల వేతనం నాకు ముందుగా ఇవ్వండి. ఆద్రవ్యంతో ఈద్ (పండగ)కి బిడ్డలకి బట్టలు కొని కుట్టుతాను" అని బేగమ్ ఖాలీ ఫాను ప్రార్థించింది.

"ఒకవేళ ఈ మూడు రోజుల్లో నేను చచ్చిపోతే ముందుగా తీసుకున్న మూడు దినాల వేతనపు అప్పును ఎవరు తీరుస్తారు? నువ్వు పరమాత్ముడినించి నా జీవితం మూడు దినాల్లో ముగిసిపోదని ఉత్తరువు తీసుకురా. అప్పుడు నేను మూడు దినాలు వేతనం. ముందుగా తీసుకోగలుగుతాను" అన్నాడు ఖలీఫా

పాపం మహారాణి ఏం చేస్తుంది? ఏం చెబుతుంది? కర్తవ్య నిష్ఠాపరుడైన తన భర్త జాగరుకత ఆమెకు ఎంతో సత్యంగా సముచితంగా స్ఫురించింది.

భారత దేశంలో మహాత్మాగాంధీ తరువాత దేశ వాసుల ఆత్మల్ని మేల్కొలిపి స్వావలంబనానికై ప్రోత్సహించిన ఏకైక నేత మాజీ ప్రధానమంత్రి కీర్తి శేషులు శ్రీలాల్ బహదూర్ శాస్త్రిగారికి ఒకసారి రెండు వందల రూపాయలు అవసరమయ్యాయి. ఆ మాట వారు ధర్మపత్నితో చెప్పారు. వెంటనే ఆమె రెండు వందల రూపాయలు తెచ్చి ఇచ్చారు. ఈ డబ్బెక్కడిదని ఆమెను ప్రశ్నించారు శాస్త్రీజీ. ప్రతినెలా ఇంటి ఖర్చులు 'గడిపి రెండు వందల రూపాయలు ఆదా చేస్తున్నానని ఆమె చెప్పారు. లాల్ బహదూర్ శాస్త్రి వెంటనే ప్రభుత్వ కోశాగారానికి తన వేతనం రెండు వందల రూపాయలు తగ్గించమని, అది తమ అవసరాలకన్నా అధికమని రాశారు.

ప్రజాధనాన్ని విలాసాల కోసం, విందులకోసం వ్యర్థంగా విదేశ యాత్రల కోసం, విదేశాల్లో తమ బ్యాంక్ ఎకౌంట్లు పెంచడం కోసం వెచ్చించే అవినీతి పరాయణులైన నేటి నేత గణం ముందు శ్రీలాల్ బహదూర్ శాస్త్రీజీ నిరాడంబరత్వం గుర్తుకొస్తుంది ఖలీ ఫాజీ వన శైలిని చూస్తే.

## సువర్ణ సూత్రం

బాగ్దాదులో పాదుషా అయినాక హసన్‌ని ప్రశ్నించారొకరు "తమ దగ్గర పర్యాప్త ధనం, సైన్య బలం ఏమి లేకపోయినా మీరు ఎట్లా పాదుషా అయ్యారు?" అని.

"మిత్రులయడల నా నిజమైన ప్రేమా శత్రువుల యడల నా నిస్సీమిత వుదారతా ప్రతి ప్రాణి యడల నా సద్భావం.... ఇవి పర్యాప్తం కావా పాదుషా నవడానికి" అన్నారు హసన్.

ఉన్నతిని కోరుకునే ప్రతి ఒకరికి హసన్ వాణి అమూల్య సువర్ణ సూత్రం.

*